**OFFICE OF THE CHIEF ELECTORAL OFFICER, TELANGANA**

**G.A.(ELECTIONS)DEPT., SOUTH H" BLOCK, SECRETARIAT, HYDERABAD.**

PRESS RELEASE DATE 06-11-2018

The Chief Electoral Officer, Dr Rajat Kumar, has affirmed that Telangana will emerge as the model state in the country in making elections disabled-friendly.

Delivering the key-note address at the state level workshop on "Accessible Elections" at Haritha Plaza here on Tuesday, he referred to the special arrangements being made to achieve maximum polling percentage by persons with disabilities (PwDs), and said "this is only a beginning".

"This is for the first time that these amenities are offered to this category of citizens. The amenities provided at the polling stations would become permanent facilities for PwDs, as most booths were located in government buildings/institutions. It might not take much time to provide this disabled-friendly atmosphere in Government offices and Minister's Quarters.

He gave a patient hearing to the narration of the problems by select speakers from a large gathering of PwDs, and to the appreciation over his stupendous work by others, he said "I am educated and humbled. The response from you is really an inspiration to me and other officials. My heart is at right place"

Dr Rajat Kumar said, there were around 10.46 lakh PwDs in the State with 7 lakh out of them being aged above 18 years. Booth-wise mapping would be made, covering all of them to extend the amenities. He specified that for every one foot of height of the ramp at booths, being provided with grills on either side, the slope should be 12 feet.

The CEO said there were legal hurdles under the Representation of Peoples Act to allow a PwD to vote at an alternative booth if the booth where his/her named figured, lacked amenities. Efforts were made to provide wheel-chairs at all the polling stations. Activation of voice response of the EVMs was still in the progress. Polling personnel would be trained in 15 key sign-language gestures to facilitate voting by PwDs.

Earlier, Dr Rajat Kumar lighted the lamp and inaugurated the workshop. Mrs Shailaja Director, Department of Disabled welfare chaired the programme.

PwD icons like Mahender, international cricket player, Abhinaya, film actress and Sravya, singer and Sujatha, TV anchor and others participated in the workshop.

---

DD GAD (Elections)

పత్రికా ప్రకటన 06-11-2018

**దివ్యాంగ ఓటర్లను కలుపుకుపోవడంలో**

**ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ**

తెలంగాణ శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొనేవిధంగా సకల సదుపాయాలు కల్పించడం ద్వారా రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దనున్నట్లు, దివ్యాంగులకు అత్యంత ఆత్మీయ రాష్ట్రంగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి డా.రజత్ కుమార్ చెప్పారు.

ఎన్నికలలో దివ్యాంగులు పాల్గొనడానికి సంబంధించి మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ఒక చర్చాగోష్ఠిలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగులకు పోలింగ్ బూత్‌ల వద్ద ఎటువంటి అసౌకర్యంగా కలుగకుండా చేస్తున్న ఏర్పాట్లు ప్రారంభం మాత్రమే ననీ, కేవలం ఈ ఎన్నికలకు మాత్రమే పరిమితం కాకుండా అన్నివేళల్లో పనికి వచ్చేవిధంగా శాశ్వత ప్రాతిపదికపై చేస్తున్నామని ఆయన దివ్యాంగుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. బూత్‌లవారీగా అధ్యయనం చేస్తూ, కనీస మౌలిక సదుపాయాలు ఉండేవిధంగా చూస్తున్నట్లు ఆయన వివరించారు. గతంలోలాగా కాకుండా ఇప్పుడు ర్యాంపుల నిర్మాణం కూడా 1:12 నిష్పత్తిలో చేస్తున్నామని, వీల్ ఛైర్లు కూడా అదనంగా ఎన్ని అవసరమో చూసి వాటిని కూడా సేకరిస్తామని, పోలింగ్ బూత్ వరకు వచ్చి ఓటు వేసి పోవడానకి వారికి ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. దివ్యాంగుల అవసరాలు గమనించి వారికి పోలింగ్ బూత్‌లవద్ద తగు సూచనలు చేయడానికి వీలుగా ఎన్నికల సిబ్బందికి, స్వచ్ఛంద కార్యకర్తలకు తగు శిక్షణ ఇస్తున్నామనీ, సంకేత భాషను అర్థం చేసుకోవడానికి అవసరమయిన 15-20 సూత్రాలతో కరపత్రాలు కూడా ముద్రించి ఎన్నికల సిబ్బందికి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల ప్రయోజనాలకోసం కృషి చేస్తున్న సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కార్పొరేషన్ ప్రతినిధులు అంతకుముందు చర్చాగోష్ఠిలో పాల్గొని ఎన్నికలలో దివ్యాంగులు చురుగ్గా పాల్గొనడానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించి వాటిని ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకు వచ్చారు. వారు చూపిన ఉత్సాహం, అందించిన పలు సూచనలు తన అవగాహనను ఎంతో పెంచాయనీ, స్ఫూర్తిమంతంగా ఉన్నయాని ప్రశంసిస్తూ వాటిలో కొన్నింటిని శ్రీ రజత్ కుమార్ అక్కడికక్కడే ఆమోదించారు. మరికొన్నింటిని కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిస్తానని హామీ ఇచ్చారు. పలువురు నిర్దిష్టంగా చేసిన కొన్ని సూచనలు బాగానే ఉన్నా, వాటిని సాంకేతికంగా ఆచరించడం వెంటనే సాధ్యపడకపోవచ్చనీ, కొన్నింటిని సాంకేతికంగా మరింత అభివృద్ధి పరచాల్సి ఉంటుందనీ మరికొన్నింటికి చట్ట సవరణ అవసరం అవుతుందని ఆయన తెలియచేసారు.

"దివ్యాంగులతో సహా అందరికీ అందుబాటులో ఎన్నికలు" అనేది కేంద్ర ఎన్నికల సంఘం 2018 సంవత్సరంలో జరిగే ఎన్నికలకు ఎంపిక చేసుకున్న నినాదం. తెలంగాణలో మొత్తం దివ్యాంగులుగా నమోదయినవారు 10.46 లక్షలమంది ఉన్నారు. వీరిలో 7.10 లక్షల మంది 18 ఏళ్లు నిండినవారు. వీరిలో వీలయినంతమంది ఓటర్లగా నమోదయి స్వేచ్ఛగా, సగౌరవంగా, సౌకర్యవంతంగా ఓటు హక్కును ఉపయోగించుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు డాక్టర్ రజత్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి దివ్యాంగుల శాఖ కమీషనర్, డైరక్టర్ శ్రీమతి బి. శైలజ అధ్యక్షత వహించారు. అంతకుముందు డా. రజత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్ షాపును ప్రారంభించారు. దివ్యాంగులలో ప్రముఖులు మహేందర్, అభినయ, శ్రావ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

---

DD GAD (Elections)